తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
26 జూన్ 2025
పేజీలు : 08





బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3, వంశీరాం బిల్డింగనపై జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా భారీ ఎత్తున షెడ్డు నిర్మాణం

జూబ్లీహిల్స్ ఆంధ్రప్రభ ఆఫీస్ లైన్‌లో జిహెచ్ఎంసి నుండి రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని కమర్షియల్‌గా కొనసాగుతున్న నిర్మాణం.. అంతేగాక సెల్లార్ పర్మిషన్, ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా చేపడుతున్న నిర్మాణం

జిహెచ్ఎంసి సర్కిల్ 18 ఏసీపీ ఇంజ శ్రీనివాస్

# ఏసీపీ వెకిలిచేష్టలు

## అవినీతి అక్రమాలు ప్రశ్నిస్తే బెదిరింపులా..?

- అనుమతుల్లేని కట్టడాలు ఎలా కొనసాగుతున్నాయ్..!?
- వివరణ ఇచ్చుకోకుండా విడ్డూరంగా వ్యవహరిస్తున్న ఇంజ శ్రీనివాస్
- 'జనంసాక్షి' కథనాలను తట్టుకోలేక వాట్సాప్ గ్రూపుల్లో హెచ్చరిక పోస్టులు
- 'బకాసురుల' బాగోతాలపై లిఖితపూర్వక ఫిర్యాదులకు పలువురు సిద్ధం

**"చీమా చీమా ఎందుకు కుట్టావని అడిగితే.. నా బంగారు పుట్టలో వేలు పెడితే కుట్టనా మరి" అన్నట్టుంది 'బకాసురుల' తీరు..! సర్కారు ఖజానాకు గండిగొడుతున్నావని ప్రశ్నిస్తే సమాధానం చెప్పకోకుండా హెచ్చరికలు జారీచేస్తుండటం విడ్డూరం. అదీ.. అక్రమాలను ఆధారాలతో సహా వెలుగులోకి తెస్తున్న మీడియాను వాట్సాప్ గ్రూపుల్లో బెదిరిస్తుండటం పట్ల ఎదుటివారు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగినన్న సంగతి మరిచి ప్రభుత్వం తరపున పొందిన అక్రిడిటేషన్లు రద్దు చేయాలని పోస్టు చేయడం మరీ ఆయన వెకిలిబుద్ధిని బయటపెట్టింది. జనంసాక్షి వరుస కథనాలను తట్టుకోలేక టౌన్ ప్లానింగ్ ఏసిపి ఇంజ శ్రీనివాస్ విలేకరుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా వాట్సాప్ గ్రూపుల్లో ఎదురుదాడి చేయడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న టౌన్‌ప్లానింగ్‌లోని 'బకాసురుల' పట్ల పలువురు లిఖితపూర్వక ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.**

**ఖైరతాబాద్, జూన్ 25 (జనంసాక్షి) :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మొత్తం 30 సర్కిల్స్ ఉండగా సర్కిల్ -18 అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) ఇంజ శ్రీనివాస్ వ్యవహారమే చాలా విడ్డూరంగా ఉంది. అక్రమ నిర్మాణాలపై ప్రతిరోజు మీడియాలో కథనాలు వస్తుంటే అందరూ అధికారులు వాటిని ఎలా కూల్చాలి? వాటిని ఎలా సీజ్ చేయాలి? అక్రమ నిర్మాణాలను అరికట్టడం ఎలా? అని ఆలోచిస్తుంటే జిహెచ్ఎంసి సర్కిల్-18 అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇంజ శ్రీనివాస్ మాత్రం వార్తలు రాసే విలేకరిని హెచ్చరిస్తుండటం గమనార్హం. వార్తలు రాస్తే ఎదురు దాడి చేస్తా.. అంతేగాని అక్రమ నిర్మాణాలను మాత్రం కూల్చనే కూల్చను, ఏం చేసుకుంటారో చేసుకోండి.. ఏం రాసుకుంటారో రాసుకోండి అనే ధోరణిలో వ్యవహరించడం సదరు అధికారి నియంత పోకడకు నిదర్శనం. వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు సందేశాలు పంపిస్తూ జీహెచ్ఎంసీలో ఉన్నతాధికారులను కూడా తప్పుదోవ పట్టించేందుకు శతవిధాలా యత్నించడం ఆయన దుర్నీతికి అద్దపడుతోంది.

**గతంలోనూ ఇంతే...**

గత వారం రోజులుగా వస్తున్న కథనాలతో కదిలి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి ఉండే చిత్తశుద్ధి నిరూపించుకున్నట్టు ఉండేది. కానీ వాటిని అరికట్టకుండా అనుమతుల్లేని నిర్మాణాలను బయటపెడుతున్నందుకు, దానివెనుక నడిచిన వ్యవహారాలను ఎండగడుతున్నందుకు విలేకరుల పట్ల రుసరుసలాడుతుండటం ఆయనకే చెల్లు. జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌కు గతవారం రోజుల క్రితం 'వాళ్లు అసలు విలేకరులే కాదు. వాళ్లపై క్రిమినల్ కేసులు ఉన్నాయ్' అంటూ విసిటింగ్ అవర్స్‌లో మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని టౌన్ ప్లానింగ్ రింగ్ లీడర్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు వెళ్లింది. కానీ జోనల్ కమిషనర్ స్పందించలేదు. ఆయన స్పందించి ఉంటే.. అన్ని నిజాలను జోనల్ కమిషనర్ ముందు పెట్టడానికి విలేకరులు సైతం సిద్ధంగా ఉన్నారు. సర్కిల్ -18లో జరుగుతున్న అన్ని అక్రమ నిర్మాణాల గురించి, అవినీతి బాగోతాల గురించి తెలియని పాత్రికేయుడు లేడు. అయితే విచ్చలవిడిగా అవినీతి సొమ్మును పోగేసుకుంటున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ కాసులకు కక్కుర్తిపడే కొంతమందిని చూసి అందరూ ఒకేలా ఉంటారనుకోవడం పెద్ద పొరపాటే..! ఇంజ శ్రీనివాస్ చేస్తున్న అవినీతి కార్యకలాపాలను బయటకు తీస్తున్న 'జనంసాక్షి' విలేకరిపై వాట్సాప్ గ్రూపుల్లో అనుచిత వాఖ్యలు చేస్తు ఏసీపీ కుత్సిత బుద్ధి ప్రదర్శిస్తున్నారు. ఇకనుంచి ఇంజ శ్రీనివాస్ చేస్తున్న మరిన్ని అవినీతి పర్వాలను, సర్కారు ఖజానాకు ఎలా గండికొడుతున్నారో అనే అంశాలను 'జనంసాక్షి' కథనాలను కొనసాగిస్తుంది. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి తక్షణమే అన్ని అక్రమ నిర్మాణాలపై ఏసీపి ఇంజా శ్రీనివాస్‌కు మెమోలు జారీచేయాలని, వందల్లో అక్రమ నిర్మాణాలను పెంచి పోషించడం, జిహెచ్ఎంసి రూల్ బుక్ ప్రకారం వ్యవహరించకపోవడం వల్ల సదరు అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని స్థానికులు పదేపదే కోరుతున్నారు. అవినీతికి పాల్పడితే ఎంతటివారైనా ఊరుకునేది లేదనే సందేశాన్ని నగరవాసులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ద్వారా వెళ్లాలని ఆశిస్తున్నారు. చూద్దాం మరి.. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి ఇప్పటికైనా స్పందిస్తారా? అక్రమ నిర్మాణాల్లో భారీ స్థాయి అవినీతికి పాల్పడుతున్న ఇంజ శ్రీనివాస్‌పై వేటుపడుతుందా..!?



బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో పాత భవనంపై జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతుల్లేకుండా మూడంతస్తులు

బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, రేంజ్ రోవర్ షోరూమ్ కోసం భారీఎత్తున అక్రమ షెడ్డు





**బ్రిటిషోడు ఈ దేశాన్ని మొత్తం ఊడ్చుకపాయినంక, పేదోళ్లకు పట్టెడన్నం పెట్టింది కాంగ్రెస్ పార్టీయే.., గాంధీ, నెహ్రూ కుటుంబమే. అసలు ఈ దేశంలో సంక్షేమం అంటే ఫస్టు మనకు యాదికొచ్చేది కాంగ్రెసే. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గెలిపించింది కూడా కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారెంటీలను నమ్మే. ఎందుకంటే, కాంగ్రెస్ పార్టీ మాత్రమే చెబితే పక్కాగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని. మన నాయకుడు రేవంతన్న, మహేశన్నల నాయకత్వంలో ఒక్కొక్క హామీ చేసుకుంటూ ముందుకు కదులుతున్నం.**

# విధ్వంసం నుంచి వికాసం

# మహేశన్న మనోగతం




ఇక ఇటీవల తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై బీఆర్ఎస్ నాయకుల మాటలు, స్పందనలు చూస్తే చాలా హాస్యాద్భదంగా అనిపిస్తున్నాయి. వారి వ్యాఖ్యలు, స్పందనలను చూస్తుంటే... నాకు ఒక విషయం గుర్తుకు వస్తున్నది. ఒక నక్క ప్రమాణం చేసిందట... ఇంకెవరిని వంచించనని. ఒకపాము శివుడిపై ఒట్టేసిందట ఇంకెవరిని కాటు వేసి చంపనని. ఒక రాబంధు మాట ఇచ్చిందట... ఇంకెప్పుడూ చచ్చిన పశువులను పీక్కు తిననని. ఒక పులి పశ్చాత్తాపం ప్రకటించిదట... తోటి జంతువులను సంహారించనని. ఈ కట్టుకథలు.... కల్వకుంట్ల కుట్రలను మన తెలంగాణ రాష్ట్ర ప్రజలు వినాలా? విని నమ్మాలా? గత పదేండ్ల పాటు రాష్ట్ర సంపదను ఇష్టారీతిన దోచుకున్న కల్వకుంట్ల దండు పాళ్యం బ్యాచ్ నేడు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంటే... విషపురుగులై... విషసర్పాలై... రాబంధులై... ఉద్వేగం పేరుతో మనల్ని ఉన్మాదులను చేసే కుట్రకు పాల్పడుతుండటం బాధాకరం. కేసీఆర్ కుటుంబంలో గొడవలతో బీఆర్ఎస్ నాయకులకు ఏం మాట్లాడాలో.... ఏ విధంగా స్పందించాలో అర్థం కావడం లేనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. వాళ్ళు దొంగలకే.. దొంగలు.. మోసగాళ్లకే మోసగాళ్లు అన్నది జగమెరిగిన సత్యం.

ప్రజా ప్రభుత్వాన్ని నిందించే ముందు వారి పదేండ్ల దుర్మార్గాన్ని, దయ్యాల పాలనపై ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. వాళ్ల కట్టుకథలు, కల్వకుంట్ల కుట్రలు రాష్ట్ర ప్రజలకు మొత్తం తెలుసు. ఈ రోజు రాష్ట్ర ప్రగతి మీద మొసలి కన్నీరు కార్చే బదులు.... ఆనాడు వారు సరైన చర్యలు తీసుకుంటే సరిపోయేది కదా. వారు చేయాల్సింది చేయకుండా... పక్కవారి మీద బట్ట కాల్చి మీద వేయడం అంటే వాళ్ళలాంటి రాజకీయ దుర్మార్గులకే సాధ్యపడుతుంది అటువంటి నీచాతి నీచమైన పనులు. ఇప్పకైనా బీఆర్ఎస్ పెద్దలు, నాయకులు రాష్ట్ర ప్రగతి విషయంలో రాజకీయం చేయకుండా ఉంటే మంచిది.

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ ఇటీవల రాసిన విధ్వంసం నుంచి వికాసం అంటూ రాసిన పుస్తకంలో ఇవన్నీ అక్షరీకరించారు. ఆయన పుస్తకం చదివితే.. ఈ రాష్ట్రంలో గత పదేండ్లలో జరిగిన విధ్వంసం.. ప్రస్తుతం జరుగుతున్న ప్రగతి ఏంటో సవివరంగా తెలుస్తుంది.

**ఇక ఒక టీచర్ 60 ఏండ్లకు రిటైర్ అయితడు.. ఒక మిలిట్రీ సిపాయి 40 ఏండ్లకు రిటైర్ అయితడు. కానీ ఒక రాజకీయ నాయకుడు జీవితాంతం ప్రజల కోసం పనిచేయాల్సిందే కదా. ఆయనకు ప్రజా సేవ చేయడమే. రిటైర్ అంటూ ఉండదు. అలాగే విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యలపై ఉద్యమించడం ప్రారంభించిన బొమ్మ మహేశన్న ఆ తర్వాత క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలే ఊపిరిగా పని చేస్తున్న నాయకులు మన మహేశన్న. అందరివాడు మహేశన్నగా ఆయనపై ముద్ర ఉన్నది. పార్టీ పట్ల ఆయనకున్న విధేయతనే ఆయన్ను పార్టీ అధ్యక్షుడిగా నియమింపజేసేలా చేసింది. క్యాస్ట్, క్రీడ్... గాడ్.. గాడ్ ఫాదర్ లేకున్నా.. కాంగ్రెస్ పార్టీలో ఎదుగొచ్చు అని చెప్పేందుకు నిలువెత్తు నిదర్శనం మహేశన్న ప్రయాణం. ఒక బీసీ బిడ్డగా తన రాజకీయ ప్రయాణం ఎంతోమంది పార్టీ యువ కార్యకర్తలకు ఆదర్శం.**

ఇక ఆయన పుస్తకం విధ్వంసం నుంచి వికాసం అంటూ ఇటీవల విడుదల అయిన బుక్ ఎన్నో అంశాలను చర్చించింది. వాటిని వివరిస్తున్న ఈ ఆర్టికల్ ద్వారా. తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిన్నరగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన సబ్బండ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ రాష్ట్రాన్ని వికాసం వైపు



కాంగ్రెస్ నడిపిస్తోందన్న విషయాలు సుస్పష్టం చేశారు ప్రస్తుత పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్. తెలంగాణ రైజింగ్ పాలనలో రైతులకు, మహిళలకు, యువతకు ఇలా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత లభిస్తున్నది. బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ సామాజిక న్యాయం దిశగా ముందుకు కదులుతున్నది. రెండు దఫాల కేసీఆర్ హయాంలో అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసం, అవినీతిని వెలికితీస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటికి రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పులకుప్పగా మార్చడంలో కేసీఆర్ పాత్ర ఏంటో అందరికీ తెలిసిందే. కేసీఆర్ చేసిన విధ్వంసానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా దిగజారి పోయింది. ఏమాత్రం ఆశాజనకంగా లేకపోయినా రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది. అధికారం చేపట్టిన రెండోరోజే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయడంతో సగటున రోజుకు 37 లక్షల మంది ఆడబిడ్డలు లబ్ధి పొందుతున్నది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో 50 లక్షలకుపైగా కుటుంబాలకు, రూ.500 గ్యాస్ సబ్సిడీతో 40 లక్షలకు పైగా కుటుంబాలకు భారీగా ప్రయోజనం చేకూరుతోంది. ఆరోగ్యశ్రీ బీమాను రూ.10 లక్షలకు పెంచి పేదల్లో భరోసాచ్చింది. బీఆర్ఎస్ డబుల్ బెడ్‌రూం పేరుతో పేదలను మోసం చేయగా కాంగ్రెస్ మహిళల పేరిట 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోయే అంశం. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డుల్వికుండా నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 40 లక్షలకు పైగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియను షురూ చేసింది.

రాష్ట్రంలో కోటి మందికిపైగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంగా 'ఇందిరా మహిళా శక్తి' పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారితకు పెద్దపీట వేస్తోంది. అన్నదాతలకు అభయం హస్తం అందిస్తూ వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ అధిక పాధాన్యతిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.21 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేయడంతో 25 లక్షలకు పైగా రైతులకు లబ్ది కలిగింది. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు

**తెలంగాణకు తొలి సీఎంగా దళితుడిని చేస్తామని నమ్మబలికిన కేసీఆర్ తానే అందలమెక్కారు. స్థానిక ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 34 నుంచి 23 శాతానికి తగ్గించిన నీచ చరిత్ర బీఆర్ఎస్‌ది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో కులగణనను విజయవంతంగా పూర్తి చేయడమే కాకుండా సత్వరమే ఆ ఫలాలు బీసీ వర్గాలకు అందించింది. విద్య, ఉపాధి, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆమోదించిన ప్రభుత్వం, దీన్ని చట్టంగా చేయాలని కోరుతూ కేంద్రానికి పంపింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఈ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం పొందేందుకు రాష్ట్ర బీజేపీ నేతలు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదు. బాధ్యతగల ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా దీని మీద దొంగాట ఆడుతున్నది.**

పేరిట ఎకరాకు రూ.10 వేలు ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేలు ఇస్తుండటంతో రైతులకు భారీ పెట్టుబడిగా మారింది. బీఆర్ఎస్ రైతుబంధును రియల్ ఎస్టేట్ భూములు, అన్యాక్రాంతం భూములకు ఇచ్చి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేయగా, కాంగ్రెస్ వ్యవసాయ యోగ్యతా భూములకే ఇచ్చి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చేసింది. వరి దండగ అని బీఆర్ఎస్ ప్రభుత్వం చెబితే, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ఇచ్చింది.

ఇక చివరగా, బెంగాల్ నేడు ఏం ఆలోచిస్తుందో... రేపు భారత దేశం అది ఆలోచిస్తుందన్నది నిన్నటి ముచ్చట... తెలంగాణ ఏం ఆచరిస్తుందో భారత దేశం దానిని అనుసరిస్తుందనేది నేటి మాట... కుల గణన ఇందుకు ప్రత్యక్ష ఉదాహారణ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కులగణన చేపట్టాలని నిర్ణయించినప్పుడు విపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) దానిపై పెదవి విరిచాయి... కానీ అదే భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రానున్న జన గణనలో కుల గణన చేపడతామని తాజాగా ప్రకటించింది. తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన కుల గణనయే అందుకు దిక్సూచిగా మారింది. ఈ అంశాలన్నింటినీ పీసీసీ చీఫ్ మహేశన్న పుస్తకం ఆవిష్కరించింది. మనోవికాసం పొందాలనుకున్న ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం విధ్వంసం నుంచి వికాసం.



**మిద్దె శ్రీనివాసులు**
**టీపీసీసీ కోఆర్డినేటర్**
**9885185689**

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్



**ఉప్పల్ జూన్ 25 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు అయ్యారు.రామంతపూర్ డివిజన్‌లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను, ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేశారు.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అంద జేస్తున్నాం అన్నారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రధమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్‌లను విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్‌ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరి ఎన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు సేవా చెయ్యడం అదృష్టం

• ఆఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ నివాసంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. సమాజంలో అందరు సమానులే అని, ఎలాంటి కుల, మత,భేద భావం లేకుండా మానవాళి మొత్తానికి సేవా భావంతో మెలగాలని కోరారు. అఫ్జల్ ఫౌండేషన్ పేరిట అన్నదాన కార్యక్రమం కోసం సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అఫ్జల్ ఖాన్‌తో పాటు నాయకులు మహ్మద్ నిసార్ అహ్మద్‌ఖాన్,మహ్మద్‌ఆరిఫ్ మహ్మద్,ఇర్ఫాన్, పాల్గొన్నారు.

## బావిలో పడిన బాలుడి మృతదేహం వెలికితీత



**రాజేంద్రనగర్,జూన్25(జనంసాక్షి):** బాలుడు భావిలో పడి మృతి చెందిన ఘట న మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ నరేం దర్ తెలిపిన ప్రకారం బీహర్ రాష్ట్రనికి చెందిన చంద్రకాంత్ దంపతులు దిన చర్యలో భాగంగా మంగళవారం కూలీ పనులకు వెళ్ళారు. సాయంత్రం వరకు వారి కుమారుడు ప్రిన్స్ పాలుర్(5) ను చుట్టుపక్కల వెతికిన కనిపించక పోవ డంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చుట్టు పక్కల ఆరా తీయగా బాలుడు ఆడుకుంటూ వెళ్ళి లక్ష్మీ గూఢ పక్కనే ఉన్న బావిలో పడి గల్లంతయ్యాడని తెలిపారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు మంగళవారం సాయంత్రం నుండి అవి ఎన్డిఆర్ఎఫ్ బృందాలు, గజ ఈత గాళ్ళు వెతికినా బాలుడి ఆఛూకి లభిం చక పోవడంతో బావి లోని నీటిని తోడారు. మరో పక్క బుల్డోజర్‌తో భావినితవ్వి 12 గంటల పాటు శ్రమిం చిన సహాయక బృందాలు బాలుడి మృత దేహాన్ని వెలికి తీశారు. దీంతో తమ పట్టి ఇక లేడని అని తెలుసు కున్న తల్లిదండ్రులు జీర్ణించు కోలేక పోయారు. గుండెలు బాదుకుంటూ బోరున విలపించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి కాంస్య పతకం




**కొడంగల్ ,జూన్ 25(జనంసాక్షి):** ఉత్తరప్రదేశ్, ప్రయాగ్ రాజ్‌లో నిర్వహించిన 23వ జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ విభాగం లో కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న అల్వాల్ సాయి కిరణ్ కు షాట్ పూట్ విభాగంలో కాంస్య పతకం లభించింది. ఈ సందర్భంగా విద్యార్థిని కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం అధ్యాపక బృందం అభినందించడం జరిగింది. తను ఈ పథకం సాధించడంలో కళాశాల పాత్ర మరువలేనిది అని సాయి కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ డా.బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థికి జాతీయ స్థాయిలో పథకం రావడం గర్వకా రణమని, క్రీడలు విద్యార్థులలో శారీరక, మానసిక వికాసానికే గాక సామాజిక గుర్తింపుకు కూడా దోహదం చేస్తాయని, మిగతా విద్యార్థులు కూడా సాయి కిరణ్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించి దేశానికి మంచిపేరు తీసుకు రావాలని కోరారు.

## దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి

• రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** భూ భారతి చట్టంలోని నిబంధనల మేరకు రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆర్డిఓలు తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత ఆర్డీఓలు తహశీల్దార్లతో భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన వ్యక్తులకు న్యాయం చేయాలన్నారు కోర్టు కేసులు ఏమైనా ఉన్నాయో తెలుసుకుని ఒకవేళ కోర్టు ఆర్డర్ ఉంటే పట్టా దార్ పాసు పుస్తకాలు ఇవ్వరాదని కలెక్టర్ సూచించారు ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి బోర్డులు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు ప్రణాళికతో రెవెన్యూ సదస్సులలో వచ్చిన 21 వేల దరఖాస్తులను జూలై 10వ తేదీ పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు ఈవీడి యోకాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ సంగీత కలెక్టరేట్ సూపరిటెండెంట్స్‌ఆర్డిఓలుతహసీల్దార్లు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి చెక్కులను అందజేసిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ జూన్ 25 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, సూరారం డివిజన్, కుత్బుల్లాపూర్ డివిజన్‌కు చెందినకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి చెక్కులను సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, మాజీ కార్పొరేటర్ కెఎం గౌరీష్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న తమ డివిజన్లకు చెందిన పలువురికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయ సహకారాలతో ఎల్ఓసి చెక్కులను మంజూరు చేయించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు నార్ల కంటి శ్యామ్, లక్ష్మణ్, కుంట వేణు, విజయ్ హరీష్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహోత్సవానికి ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



**హైదరాబాద్, జూన్ 25 (జనంసాక్షి) :** శ్రీశ్రీశ్రీ జగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహోత్సవానికి ఎమ్మెల్సీ కవితను హాజరుకావాల్సిందిగా సబ్జిమండి గోల్కొండ పూజా కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి వెళ్లి ఆమెకు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ బోనాల మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పండుగను సాంప్రదాయబద్ధంగా ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పూజా కమిటీ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్, సలహాదారులు మంగిలిపల్లి బాలనర్సింహా, ఉపాధ్యక్షులు దత్తరి హేమంత్, తాండ్ర చంద్ర కాంత్, చింత జగ్జీవన్, గుడిమని మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గాన్ని బలి ఇస్తే సహించేది లేదు : కిష్టప్ప



**శామీర్ పేట్ (జనంసాక్షి):** పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయ్యాలని సీపీ ఎం జిల్లా నాయకుడు కిష్టప్ప డిమాండ్ చేశారు. వచ్చే నెల జులై 9న దేశవ్యాప్త సర్వత్రిక సమ్మె సందర్భంగా అలియాబాద్ మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె కొరకు మెమో రాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కార్మికులు సుధాకర్, ముత్యాలు, సిపిఎం పార్టీ నాయకులు వై ఎల్లయ్య, జిల్లా నాయకులు ఎం కిష్టప్ప, పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నుకున్న మండల సమైఖ్యా పదాధికారులకు శిక్షణ

– దోమ మండల ఏపీఎం సురేష్



**దోమ జూన్ 25(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల సమైఖ్యాలో తేదీ24.6.2025 నుండి 26.6. 2025. 3 రోజులుగా నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ సం ఘం పదాధికారులు అధ్యక్షురాలు, కార్యదర్శి కోశాధికారి, సెర్ప్ ఆఫీస్ నుండి వచ్చిన సిఆర్‌పిలులు రమ్య, సుజాతలు హక్కులు, విధులు బాధ్యతల పై ట్రైనింగ్ ఇవ్వడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామా , ఏపీఎం సురేష్, సీసీ నర్సింలు, జంగయ్య, సుజ్ఞాని ,నారాయణ, లక్ష్మారెడ్డి బంగారప్ప, శ్రీశైలం, అనసూయ, అంజమ్మ గ్రామ సంఘం అధ్యక్షురాలు అకౌంటెంట్ మంజుల, పాల్గొన్నారు.



**శామీర్ పేట్ (జనంసాక్షి): తుర్కపల్లిలో కోహెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరంలో 63 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి కోహెన్స్ లైఫ్ సైన్స్ లిమిటెడ్ కంపెనీ.హెచ్ అర్ మణి భాస్కర్, జనార్ధనరావు, సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.**

# ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సేవలు

- ఆగస్టు 15 నాటికి అందుబాటులోకి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు




**విజయవాడ, జూన్ 25:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో తేనున్నామని, ఆగస్టు 15వ తేదీ నాటికి అందుబాటులోకి వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. ప్రజలు ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. జాతీయ, ప్రాంతీయ ఆర్థిక అంశాలపై చర్చించే అత్యున్నత వేదిక ఫిక్కీ జాతీయ కార్యనిర్వాహక సంఘం (ఎన్‌ఈసీ) సమావేశాన్ని విజయవాడలోని నోవోటెల్ లో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 503 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. వాట్సాప్ ద్వారా కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. డిజిటల్ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానాన్ని దక్కించుకునే దిశగా ముందుకెళ్తున్నదని వెల్లడించారు. సేవల కోసం జియో ట్యాగ్ ఆధార్ ప్రామాణీకరణ వ్యవస్థను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఇది ప్రభుత్వ సేవలు, ఔషధాల పంపిణీ, అత్యవసర సహాయం తదితర వాటికి విస్తరించనున్నామని చెప్పారు. సాదారణ ఆన్‌లైన్ సేవలకే పరిమితం కాకుండా, వాయిస్ ఆధారిత బస్సు రిజర్వేషన్ సేవల వరకు విస్తరించిందన్నారు. ప్రజలు ఒక నెంబర్‌కు ఫోన్ చేసి తమ ప్రయాణ అవసరాలు తెలపవచ్చన్నారు. వెంటనే బస్సు సమయ పట్టికలు, రిజర్వేషన్ సమాచారం అందుతుందన్నారు. అంతగా చదువుకోలేని వారికి కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. వాయిస్ ఆధారిత ప్రభుత్వ సేవల దిశగా కీలక మార్పుగా చెప్పవచ్చన్నారు. ఈ డిజిటల్ మార్పును అమలు చేసేందుకు రియల్ టైం డేటా మౌలిక వసతుల ఏర్పాటును సూచించారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా 40-50 పారామీటర్లను పర్యవేక్షిస్తుందన్నారు. వీటిలో ఉష్ణోగ్రత, ఆర్ద్రత, గాలి నాణ్యత, గాలి దిశ, జలాశయాల నీటి స్థాయిలు, భూగర్భజల పరిస్థితులు, మట్టిలోని లక్షణాలు వంటివి ఉన్నాయన్నారు. ఈ నెట్‌వర్క్ ద్వారా తుపాన్లు, వరదలు, మేఘాలు, మెరుపులు వంటి ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు ఇవ్వవచ్చన్నారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంలోనే పర్యావరణ పర్యవేక్షణలో అగ్రగామిగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రియల్‌టైం డేటాతోనే 95 శాతం కచ్చితత్వంతో సమాచారం ఇవ్వవచ్చన్నారు. నిరంతర పర్యావరణ నిఘా ద్వారా భారీ మార్పులకు దారితీసే అవకాశం ఉంటుందన్నారు. ఆధునిక పౌర గుర్తింపు వ్యవస్థ.. ఇది జియోట్యాగింగ్, ఆధార్ ధృవీకరణతో ప్రతి కుటుంబానికి విస్తృత డేటా ప్రొఫైల్స్‌ను సృష్టించనుందన్నారు. ప్రతి ఇంటిని జియో మ్యాపింగ్ ద్వారా అనుసంధానిస్తుందని చెప్పారు. ప్రభుత్వ సేవలు, ఔషధాలు, అత్యవసర సహాయం అవసర సమయంలో నిర్దిష్ట ఇంటికే పంపించడం సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో వెయ్యి కిలోమీటర్ల తీరరేఖ వెంబడి, ప్రతి 50 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 20 పోర్టుల నిర్మాణం చేపడతామని వివరించారు. దీని ద్వారా వాణిజ్య సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన జనాభా కేంద్రాలకు ఒక గంట దూరంలో 14 నుంచి 15 విమానాశ్రయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అత్యంత కీలకమైన కొలకతా - చెన్నై రైలు మార్గాన్ని రెండు లైన్ల నుంచి నాలుగు లైన్లుగా విస్తరించనున్నామని చెప్పారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి దేశంలో మొదటి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న దీర్ఘకాలిక ఆర్థిక దృష్టిని బలపరుస్తాయని పేర్కొన్నారు. గత సంవత్సరంలో రాష్ట్రం 21 శాతం జీఎస్టీ వృద్ధిని నమోదు చేసిందన్నారు. తలసరి ఆదాయాన్ని రూ.2.7 లక్షల నుంచి రూ. 65 లక్షలకు పెంచడానికి 15 శాతం వార్షిక వృద్ధిని లక్ష్యంగా చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఫిక్కి అధ్యక్షుడు, ఎమామీ లిమిటెడ్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ హర్ష వర్ధన్ అగర్వాల్ మాట్లాడుతూ ఏపీని వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి డిజిటల్ పాలనకు ఆదర్శంగా మార్చారన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 8.1 శాతం ఉండగా, మొత్తం ఆర్థిక పరిమాణం సుమారు రూ.16 లక్షల కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ 'భారతదేశానికి అన్నపూర్ణ'గా కొనసాగుతూనే.. అమరావతిలో భారత్‌లో మొట్టమొదటి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ స్థాపన ద్వారా క్వాంటం కంప్యూటింగ్‌కు అంకురార్పణ చేశారన్నారు. ఇండస్ట్రియల్ పాలసీ 4.0, ఎంఎస్‌ఎంఈ పాలసీ 4.0, క్లీన్ ఎనర్జీ పాలసీ 4.0 వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో ఫిక్కి పూర్తిస్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఫిక్కీ వైస్ ప్రెసిడెంట్, ది సాన్మార్ గ్రూప్ చైర్మన్ విజయ్ శంకర్ మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో రెండు రాష్ట్రాలను అభివృద్ధి చేసి, రెండు రాజధానులను నిర్మించిన అరుదైన ఘనత చంద్రబాబునాయుడు గారిదేనని ప్రశంసించారు. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని చెప్పారు. రాష్ట్రం 15 శాతం జీఎస్డీపీ వృద్ధి సాధించాలని, 2047 నాటికి దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా మారాలన్న లక్ష్యానికి ఫిక్కి పూర్తిగా మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఫిక్కి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ చైర్మన్, ఎన్‌ఎస్‌ఎల్ గ్రూప్ చైర్మన్ ఎం ప్రభాకర్ రావు మాట్లాడుతూ 175 నియోజకవర్గాలలో ఎంఎస్‌ఎంఈ పార్కులు స్థాపించడం, యువతను వ్యవసాయేతర రంగాలలో ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. విజయవాడలో జరిగిన జపాన్ కనెక్ట్ సమ్మిట్ ద్వారా ఫిక్కి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ అంతర్జాతీయ భాగ స్వామ్యాలను, ముఖ్యంగా ఇండో-జపాన్ సంబంధా లను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా షిప్ బిల్డింగ్, ఆటోమొబైల్ రంగాల్లో అవకాశాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ జ్యోతి విజ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- సమాచార హక్కు రక్షణ చట్టం 2005 దోమ మండల ఉపాధ్యక్షుడు సెల్ఫీ ఒక్కటే ఉన్నార ఎల్ పి.నర్సిములు



**దోమ జూన్ 25 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కుల్క చర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టు కొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసులు పెట్టాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 దోమ మండల ఉపాధ్యక్షులు ఎల్ పి.నర్సిములు డిమాండ్ చేశారు. తేదీ 21/06/2025 శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగిందని భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుని కోసం రాజ్యాంగం రాసిన బాబా సాహెబ్ అంబేద్కర్ భారత దేశానికి దశ దిశ చూపెట్టిన మార్గదర్శ కుడు మహనీయుడు అని ఇలాంటి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసే వారిని కఠినంగా శిక్షించాలని వీళ్లకు వేసే శిక్షణ చూసి ఎవరు కూడా విగ్ర హాల జోలికి వస్తే ఇంత కఠినంగా శిక్ష ఉంటుందా అని భయపడాలి అని కొనియాడారు ధ్వంసం చేసిన ఎవరు అయినా దేశద్రోహులుగా బహిష్కరించి కఠినంగా శిక్షించాలి.

## మత్తు పదర్థాల జోలికి వెళ్లొద్దు

- ఎస్సై హారిక




**శామీర్ పేట్ (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అంటి డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమానికి షామీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఎస్సై హారిక అతిధిగా వచ్చి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హారిక మాట్లాడుతూ.. డ్రగ్స్ ద్వారా జరిగే దుష్పరిణామాలను వివరంగా విద్యార్థులకు తెలిపారు. పోలీస్ జాబ్ మీద ఇంట్రెస్ట్ ఉన్న విద్యార్థులకు ఏ బుక్స్ చదివితే మంచిది అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ మాట్లాడుతూ.. ఈ అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులతో పాటు కళాశాలలో ఉన్న అధ్యాపకులకు చాలా విషయా లను తెలియచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ చేతన, అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. స్రవంతి , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిత, సుధామాధురి, యూపీసీ సైబర్ యర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుల అరెస్టు

- 24 గంటల లోపే నిందితులను పట్టుకున్న పోలీసులు

**కుత్బుల్లాపూర్ జూన్ 25 (జనంసాక్షి) :** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన ఓ మహిళ (సట్ల అంజలి) హత్య కేసులో నిందితులను జీడిమెట్ల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు. నిందితులు మృతురాలి పెద్దతేజశ్రీ (16), ఆమె ప్రియుడు శివ (19) లను ఏ .1 మరో నిందితుడు శివ సోదరుడు యశ్వంత్ (17) ఎ.2 లు ప్రాథమిక విచారణలో తామే ఈ హత్యకు పాల్పడినట్లుగా అంగీకరించినట్లు తెలిపారు. మృతురాలి చిన్న కుమార్తె ప్రాథమిక విచారణలో వెల్లడించిన పలు విషయాలను, బాలానగర్ క్లూస్ టీం నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన వివరాలను, పోరానిక్స్ నమూనాలను, నేర దృశ్యాల ఫోటో గ్రాఫిక్‌లను సేకరించడం జరిగిందని తెలిపారు. మృతురాలి సోదరి తంగేళ్లపల్లి శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జీడిమెట్ల పోలీసులు నిందితులను బాల నేరస్తుల




కారాగారానికి తరలించినట్లుగా డీసీపీ సురేష్ కుమార్ తెలియజేశారు. ఈ కేసును చేయించడంలో కీలక పాత్ర పోషించిన జీడిమెట్ల సబ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, డిఐ కనకయ్య, ఎస్సైలు కే నాయుడు, ఏం సత్యనారాయణ, కానిస్టేబుళ్లు నరేష్, వెంకటేష్‌లకు డిసిపి అభినందనలు తెలియజేశారు.

## అత్యంత మైహిమాన్వితురాలు కట్ట మైసమ్మ తల్లి

- ఆలయంలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు
- ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విట్టల్ నాయక్



**తాండూరు జూన్ 25(జనంసాక్షి):** అత్యంత మైహిమాన్వితురాలు కట్టమైసమ్మ తల్లి అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విట్టల్ నాయక్ అన్నారు. గురువారం తాండూరు పట్టణం ఆదర్శనగర్ లో కొలువుదీరిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వర్త్య విట్టల్ నాయక్ కమిటీ సభ్యులతో కలిసి ఆలయంలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులను ఉద్దేశించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వర్త్య విటల్ నాయక్ మాట్లాడుతూ గత 25 నెలలుగా ప్రతి అమావాస్యను పురస్కరించుకొని అమ్మవారి ఆలయ సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న అల్లంపల్లి ప్రకాష్ కుమ్మరి నర్సింలును అభినందించారు.అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై నిరంతరం ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ప్రతినెల అమావాస్య రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమాని కి దాతలు ముందుకు వచ్చి అన్నదానం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అలయ కమిటీ ముఖ్య సలహాదారులుపాపయ్య, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, అంజయ్య, మెకానిక్ సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

# దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు

- నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం
- జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర




**హైదరాబాద్, జూన్ 25 (జనంసాక్షి):** భారత దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపుణిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని మక్దూమ్ భవన్ లోని రాజ్ బహదూర్ హాల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు. భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. "మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవై ఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చామని, రాష్ట్ర నలు మూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ విడుదల కార్యక్ర మంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన బీసి ఉప కులాల అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్ జూన్ 25 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీసీ జాబితా నుండి తొలగించిన 26 ఉప కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ 26 బీసీ కులాల అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం గౌడ్ ను కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం బీసీ జాబుతో నుండి తొలగించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. 2014 నుండి ఆ కులాల వారు కోల్పోయిన విద్యా ,ఉపాధి ,రాజకీయ రంగాల్లో కోల్పోయిన నష్టాన్ని ఎవరు భరించాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కులాల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వెండి పతకం సాధించిన బీసీ గురుకుల సొసైటీ విద్యార్థిని




**హైదరాబాద్, జూన్ 25 (జనంసాక్షి):** బీసీ గురుకుల కాలేజీ లో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎం.మౌనిక ఇటీవల నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ ఛాంపియన్ షిప్ - 2025 యూత్ ఉమెన్ వ్యక్తిగత విభాగంలో వెండి పతకం సాధించింది. సెంట్రల్ యూనివర్సిటీ గచ్చిబౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈరోజు పతకం అందుకుంది. మౌనిక ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్, బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. జాతీయ స్థాయిలో ఆమె మరిన్ని అవార్డ్స్ అందుకోవాలని, అవసరమైన శిక్షణను అందిస్తామన్నారు.

# బోస్టన్ సైట్ బోర్డు సభ్యుడిగా రామం ఆత్మకూరి

- ఎల్ వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు గౌరవం

**హైదరాబాద్, జూన్ 25 :** ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌లో ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్ గా సేవలందించిన రామం ఆత్మకూరి బోస్టన్ సైట్ బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బోస్టన్ సైట్ అధ్యక్షురాలు, సీఈఓ సారా యోస్ట్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆయన వ్యూహాత్మక నాయకత్వం ఆరోగ్య సంరక్షణకు గ్లోబల్ దృష్టిని తీసుకు వస్తుందన్నారు. బోస్టన్ సైట్ ప్రపంచవ్యా ప్తంగా ప్రత్యేక లెన్స్‌ల వినియోగాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తుందన్నారు. పరిశోధనలు, ఆవి ష్కరణలతో ముందుకు వెళ్తుందన్నారు. పరిశ్రమల తో సహకారానికి ఆధునిక సాంకేతికతను అనుసం ధానిస్తూ.. విస్తరిస్తున్న సమయంలో ఆయన అనుభ వం అమూల్యమైనదన్నారు. ఇది అమెరికాలోనే కాక ప్రపంచవ్యాప్తంగా స్పెషాలిటీ లెన్స్‌ల వినియోగాన్ని వేగవంతం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా బోస్టన్ సైట్ బోర్డు సభ్యుడు రామం ఆత్మకూరి మాట్లాడుతూ ఈ గౌరవాన్ని ఎంతో వినమ్రతతో స్వీకరిస్తున్నానన్నారు. ఈ గౌరవం వ్యక్తిగతంగా కాకుండా, ఎల్ వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ద్వారా కంటి సంరక్షణ కు, విజన్ సైన్స్ ప్రపంచానికి అందిస్తున్న సేవలకు చిహ్నంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఆ సంస్థ తో ఉన్న అనుబంధమే ఈ గౌరవానికి కారణమన్నారు. సామాజిక సేవ పట్ల ఉన్న అభిరుచితో రామం ఆత్మకూరి 2015లో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లో చేరారు. 2016 నుంచి 2019 వరకు ఎగ్జిక్యూ టివ్ వైస్ చైర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పటికీ ఆయన వివిధ సలహా పాత్రల్లో సహకారం అందిస్తున్నారు. కార్పొరేట్ రంగంలో ఆయన పాత్ర అత్యంత వ్యూహాత్మక నాయకత్వ స్థాయిల్లో కొన సాగింది.



భారతదేశంలో అనేక బహుళజాతి సంస్థల గ్లోబల్ డెలివరీ కేంద్రాలను ఆయన విజయవంతంగా నడిపించారు. అనేక విలీనాలను విజయవంతంగా నిర్వహించారు. కోట్లాది రూపాయల కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. ఆయన మాస్టర్స్ డిగ్రీ , ఆపరేషనల్ రీసెర్చ్‌లో డిప్లొమా చేశారు. సర్టిఫైడ్ క్వాలిటీ అనలిస్ట్ కూడా. పీఎంపీ (ప్రాజెక్ట్ మేనేజ్‌మె ంట్‌ప్రొఫెషనల్) సర్టిఫికేషన్ కూడా పొందారు. ప్రా జెక్ట్ మేనేజ్‌మెంట్‌లో నాణ్యత, గ్లోబల్ నాయకత్వం కారణంగా అవార్డులు కూడా గెలుచుకున్నారు.

## ఆపత్ కాల్ ఎమర్జెన్సీ డే నిరసన కార్యక్రమం

- పరశురామ శక్తి కేంద్రం ఇన్చార్జ్ సరికొండ సుదర్శన్ రావు సమక్షంలో




**కూకట్ పల్లి, జూన్ 25(జనంసాక్షి):** భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ప్రజాస్వామ్యవాదుల గృహ నిర్బంధం. ఇలాంటి అరాచకాలు ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నో చేశారు. వారు చేసిన ఆరాచకానికి నిరసిస్తూ డివిజన్లో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్లోని రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులు, నాయకురాలు పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవా దాలు. 50 ఏళ్ళ నాటి కాంగ్రెస్ రచించిన దమనకాండను నిరసిస్తూ, 'రాజ్యాంగ హనన దినం'.

## వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీటి సరఫరాకు మరమ్మత్తులు చేసిన అధికారులు

- జనంసాక్షి కథనానికి స్పందన



**బొంరాస్ పేట, జూన్ 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామం హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారిపై ఈనెల 19న జనంసాక్షి దినపత్రి కలో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు పట్టించుకోని అధికారులు అనే శీర్షిక కథనం ప్రచురించడం జరిగింది. వార్తా కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించి ఎట్టకేలకు జెసిబి సహాయంతో మరమ్మత్తు పనులు చేసి నీటి వృథాను అరికట్టారు. దీంతో జనంసాక్షి దినపత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా మున్నూరు కాపు సంఘం నాయకులు



**కుత్బుల్లాపూర్ జూన్ 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర, మేడ్చల్ జిల్లా స్థాయిలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సంఘం నాయకులు బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బూరుగు బావి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంట సిద్ధిరాములు, జంగిటి రవి, మీడియా సెక్రెటరీ సాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పందిరి యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి అప్పల శేఖర్, రాష్ట్ర కమిటీ మెంబర్ సిహెచ్ శ్రీనివాస్, ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు నాగరాజు, మంత్రి రఘు, హనుమంతు జనార్ధన్, చర్మ శ్రీకాంత్, బాలరాజు, పుప్పాల భాస్కర్, చంద్రగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై టీఎన్జీవోస్ దృష్టి

- ఇప్పటికే 58 ప్రధాన అంశాలపై సీఎంకు వినతి
- వెల్లడించిన మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్.ఎం. హుస్సైని



**హైదరాబాద్, జూన్ 25 (జనంసాక్షి) :** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కార వారోత్సవాలలో భాగంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్. రాజ్ కుమార్ లతో పాటు సభ్యులు ఖలేద్ అహ్మద్, ముఖీమ్ ఖురేషి, ఎ.వి. శ్రీధర్ తదితరులు మొదటగా ప్రభుత్వ సిటీ కళాశాలను సందర్శించి, అక్కడ ఉద్యోగులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెట్లబురుజులోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వెళ్లి, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి, వారి ఇబ్బందులను నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత ప్రభుత్వ దంత వైద్య కళాశాల, ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలను సందర్శించి, అన్ని యూనిట్లలో ఉద్యోగులతో సమావేశాలు నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా, ఉద్యోగుల నుండి అందిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సైని (ముజీబ్) చొరవతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించిన 58 ప్రధాన ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారానికి జరుగుతున్న కృషి గురించి ఉద్యోగులకు వివరించారు. ముఖ్యంగా, ఆర్థికేతర సమస్యలు చాలా వరకు పరిష్కారం అయ్యాయని ఉద్యోగులకు తెలియజేశారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లుల విడుదల కోసం సంఘం చేస్తున్న ప్రయత్నాలను కూడా ఉద్యోగులకు వివరించారు. ఈ సమావేశాల్లో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హౌసింగ్ సొసైటీ ఏర్పాటు, హైదరాబాద్ నగర శివారులో గుర్తించిన భూముల వివరాలపై కూడా చర్చించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమములో రహీం, రాజు, రాజ్ కుమార్, రామ్ కుమార్, శ్రీనివాస్, సంతోష్, రాజు, కళ్యాణ్, పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# మరకత గణపతి ఆలయంలో హోమ మహోత్సవం



**అల్వాల్, జూన్ 25 (జనంసాక్షి):** కానాజిగూడ మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో బుధవారం అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక హోమ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణ శాస్త్రి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి కోసం భూదాన యజ్ఞాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ యజ్ఞంలో భక్తులు పాల్గొని సహకరిం చాలని కోరారు. అలాగే "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అన్న నినా దంతో ప్రతిరోజూ ఆలయంతో పాటు చిలకలగూడ రైల్వే స్టేషన్ చౌరస్తాలో అన్న ప్రసాదం పంపిణీ జరుగుతోందని వివరించారు. ఈ సేవా కార్యక్రమానికి విరాళాల రూపంలో భక్తులు సహకరిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తాండూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఆర్. శరణు బసప్ప



**తాండూరు జూన్ 25(జనంసాక్షి):** తాండూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఆర్.శరణు బసప్పను ఎంపిక చేశారు.లయన్స్ క్లబ్ 51వ ఇన్ స్టాలేషన్ శిరోమణి సంవత్సరాలు పూర్తి సందర్భంగా జులై 6వతేదిన పట్టణంలోని సల్లా గార్డెన్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 2025-26 సంవత్సరం కాలపరిమితి.నూతన అధ్యక్షులు గా ఆర్. శరణు బసప్ప.సెక్రటరీ మాంకాళ్ నటరాజ్, ట్రేజరర్ గౌరీ శంకర్ తోపాటు సభ్యులను నియమిస్తూ నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా తాండూర్ లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు ఆర్ శరణు బసప్ప మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా లైన్స్ క్లబ్‌లో సేవలు అందించి నందుకు గాను తనను గుర్తించి అధ్యక్ష పదవికి ఎన్నుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. లైన్స్ క్లబ్ సేవలను విస్తరిస్తామని పేర్కొన్నారు. క్లబ్ సభ్యుల సహకారంతో ముందుకు తీసుకెళ్తానని వెల్లడించారు.

# ఘనంగా రైతుబంధు సంబరాలు



**ఇబ్రహీంపట్నం, జూన్25 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలిమినేడు గ్రామంలో రైతుబంధు సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, నాయకులు మంచిరెడ్డి వెంకట్ రెడ్డి ,గట్టు జంగయ్య, పొగాకు , గట్టు భాష, చంద్రశేఖర్ రెడ్డి ,గోపాల్, శ్రీశైలం, శివశంకర్ ,ఆర్కసురేష్. గణేష్ జలంధర్ , మహేందర్, హనుమంత్, పాల్గొన్నారు.

# ప్రభుత్వం జూన్ నెల మధ్యాహ్న భోజనం బియ్యం కోట వెంటనే విడుదల చేయాలి

- తపస్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య



**బొంరాస్ పేట, జూన్ 25 (జనంసాక్షి):** మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు 2025-26 విద్యాసంవత్సరానికి గాను పాఠశాలలు జూన్ 12న పున: ప్రారంభమై నేటికీ 12 రోజులు గడిచిపోయినా మధ్యాహ్న భో జనానికి సంబంధించిన బియ్యం కోట పాఠశాలలకు చేరుకోలేదని వికా రాబాద్ జిల్లా తపస్ ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య అన్నారు. ప్రభు త్వం వెంటనే స్పందించి జూన్ నెల బియ్యం కోటా విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దాయిపేట వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్ ఉన్నారు.

# సాయిచంద్ మౌర్య విగ్రహావిష్కరణ విజయవంతం చేయండి

- బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయీమ్ అప్పు



**తాండూరు జూన్ 25(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమ కళాకారుడు, మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ వేదసాయి చంద్ మౌర్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయీమ్ అప్పు పేర్కొన్నారు.బుధవారం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నయీమ్ అప్పు అద్వర్యం లో కోఆర్డినేటర్ సయ్యద్పల్లి రాములు,ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వర్గీయ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మౌర్య విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల చేశారు.తెలంగాణ ఉద్యమ కళాకారుడు, మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ వేదసాయి చంద్ మౌర్య విగ్రహావిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు మాట్లాడుతూ ఈనెల 29/06/2025 ఆదివారం రోజు వారి స్వగ్రామం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గం అమరచింతలో సాయి చందు విగ్రహావిష్కరణ కార్యక్రమనికి తాండూరు నియోజకవర్గంలో ఉన్న సాయి చందు అభిమానులు, తెలంగాణ ఉద్యమకారులు,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విగ్రహావిష్కరణ కోఆర్డినేటర్ సయ్యద్పల్లి రాములు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కోస్గి విజయ్, పట్టణ జాయింట్ సెక్రెటరీ సలీం, వార్డ్ నెంబర్ 30 ఇంచార్జ్ అబ్బు బుకర్, తెలంగాణ ఉద్యమ నాయకులు గౌరగళ్ళకృష్ణ, దప్పు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిని విధుల నుంచి తొలగించాలి

- హిందూ సంఘాలు పాఠశాల వద్ద బైటాయించి ఆందోళన
- వివిధ సంఘాల నేతలు డిమాండ్



**యాలాల జూన్ 25 (జనంసాక్షి):** యాలాల బాలికల జెడ్పీ పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచే స్తున్న ఖాశీంబీ మంగళవారం 10వ తరగతి విద్యా ర్థులకు నియ ంత్రణ అనే పాఠ్యంశంలో భాగంగా మెదడు పనితీరుపై బోధన చేశారు. ఓ జంతువుకు చెందిన మెదడును తరగతి గదిలో ప్రదర్శిస్తూ పాఠం చెప్పింది. అయితే విద్యార్థులు ఈ మెదడు ఏ జంతువుది అని అడగడంతో మొదట సమాధానం చెప్ప లేని టీచర్ ఖాశీంబీ తరువాత ఆవు మెదడు అని చెప్పినట్లు విద్యార్థులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, వివిధ హిందూ సంఘాలు బుధవారం ఉదయమే పాఠశాలకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. హిందువులు గోమాతగా పూజించే అవు మెదడుతో పాఠం చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠం చెప్పిన టీచర్ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ ఆందోళన చేపట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. విషయం తెలుసుకున్న తాండూరు రూరల్ సీఐ నగేష్ యాలాల ఎస్ఐ గిరి, పోలీసులతో కలిసి పాఠశాల వద్దకు చేరుకున్నారు. ఆందోళన కారులను సముదాయించే ప్రయత్నం చేశారు. మెదడుతో పాఠం చెప్పిన టీచర్ పై చర్యలు తీసుకోవాలని స్కూల్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. విచారించి చర్యలు తీసుకుంటామని ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ప్రతి అమావాస్యకు ఆర్యవైశ్య సంఘం అన్నదానం

- ఎమ్మెల్యే ప్రశంస





**అల్వాల్, జూన్ 25 (జనంసాక్షి):** అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మచ్చబొల్లారం డివిజన్‌లో అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అన్నదానం మహాదానం. ప్రతి అమావాస్యనూ ఆర్యవైశ్య సోదరులు చేపడుతున్న ఈ సేవా కార్యక్రమం ఎంతో ప్రశంసనీయమైనది" అని పేర్కొన్నారు. అనంతరం తడక వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బలిజ రమేష్, ప్రధాన కార్యదర్శి బాచు నాగేష్, అల్వాల్ మండల అధ్యక్షుడు మంచల రవీందర్, సభ్యులు గుండా జగ్గయ్య, ఉప్పల నరేందర్, తడక వెంకటేష్, శ్రీహరి, నాగేశ్వరరావు, సత్యనారాయణ, రూపేష్, మల్లేష్, లక్ష్మీనారాయణ, విశ్వనాథం, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు. టీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లడ్డు నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పవన్, ప్రశాంత్ రెడ్డి, హనుమాన్ చారీ, జావేద్, వెంకటేష్, ప్రశాంత్, రాజు, సురేష్, చరణగిరి తదితరులు కూడా హాజరయ్యారు.

# చీకటి రోజులను ఛేదించిన వ్యక్తులకు సన్మానం

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్**

**తాండూరు జూన్ 25(జనంసాక్షి):** చీకటి రోజులను ఛేదించిన వ్యక్తులకు బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. తాండూర్ పట్టణంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా ఆ చీకటి రోజులు రాజ్యాంగం హత్య చేయబడిన రోజు, జైలు నిర్బంధం, పత్రిక స్వేచ్ఛ హరించిన రోజు అలాంటి సంఘటనలు చూసినటు వంటి జైలు జీవితం అనుభవించిన టువంటి పెద్దలు ప్యాటా నారాయణరెడ్డి,కే నర్సిరెడ్డి ,జీ ప్రభు లింగం , అలంపల్లి రామ్ రెడ్డి, కాన్జాపూర్ రామ్ రెడ్డి, దోర్నాల అనంత్ రెడ్డి పెద్దవాళ్లను మర్యాదపూర్వకంగా సన్మానం చేసి పూలమాలలు సమర్పించారు. ఆ చీకటి రోజుల



గురించి వారి యొక్క ఉపన్యాసం వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో చేదు అనుభవాలను ఎదుర్కొని జీవితాన్ని కొనసాగించడం విశేషం అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం అధ్యక్షతన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ , బిఎస్ఎన్ఎల్ బోర్డు మెంబర్ గాజుల శాంత కుమార్ , జిల్లా ఉపాధ్యక్షురాలు దిశా మెంబర్ అంతారం లలితక్క జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి చంద్రశేఖర్ , గౌరీ శంకర్ , పటేల్ విజయ్ కుమార్ , సుదర్శన్ గౌడ్ , సాయిపూర్ జగదీష్ యాదవ్ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ చెదిరి ప్రకాష్ కోట్ల నరేందర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్ బిచ్చప్ప రామచందర్ ప్రభాకర్ గౌడ్ సాయిలు బసవరాజ్ బబ్లు జి.నారాయణ అభిమానులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు కార్యక్రమాంలో పాల్గొన్నారు.

### ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

# టీఎన్జీవో సంఘం నిర్విరామంగా కృషి చేస్తోందని

**– టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదశ్వర్**



**చేవెళ్ల, జూన్ 25 (జనంసాక్షి):** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవో సంఘం నిర్విరామంగా కృషి చేస్తోందని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదశ్వర్ పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్ లో టీఎన్జీవో చేవెళ్ల తాలూకా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదశ్వర్ మాట్లాడుతూ...అర్థ గణాంక, ఐసీడీఎస్ శాఖల్లో పోస్టులు ఏర్పాటులో టీఎన్జీవో కీలక పాత్ర పోషించిందన్నారు. సిపిఎస్ విధానంను తొలగించాలని ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సంఘం బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మెడికల్ బిల్లులు ఇప్పటికే క్లియర్ చేశారని, జీపీఎఫ్ బిల్లులు కూడా త్వరలో క్లియర్ అవుతాయని చెప్పారు. ఆర్థిక సమస్యలున్నా ప్రభుత్వం పెద్ద మనస్సుతో ఓడీఏ ఇచ్చిందని, త్వరలో క్రమంగా మిగితా సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్, జిల్లా అధ్యక్షులు కె లక్ష్మణ్, వికారాబాద్అధ్యక్షలు శివ కుమార్, అసొసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విజయ్ కుమార్, వికారాబాద్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ పాషా, జిల్లా అసొసియేట్ అధ్యక్షులు మాధవ్ గౌడ్, చేవెళ్ళ తాలూక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివ కుమార్, జ్యోతి, డివిజన్ కో ఆర్డినేటర్ కె.శేఖర్, టీఎన్జీవో పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షులు సిహెచ్. పాల్గొన్నారు.

### పాఠశాలలో ఆవు మెదడును ప్రదర్శించిన

# టీచర్ ను వెంబడే సస్పెండ్ చేయాలి

- **సబ్ కలెక్టర్ కు ఏబీవీపీ హిందూవాహిని తరపున వినతి పత్రం**



**తాండూరు జూన్ 25(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బయాలజికల్ టీచర్ ఖాసింబి మంగళవారం ఆరవ తరగతి 8వ తరగతి , పదవ తరగతి విద్యార్థులకు సబ్జెక్టుతో సంబంధం లేకుండా ఆవు మెదడును తెచ్చి క్లాస్ రూమ్ లో విద్యార్థులకు బోధించడం జరిగింది. ఈ మెదడు ఎక్కడిది వాసన వస్తుందని అడగాలా ఇది ఆవు మెదడు అని టీచర్ చెప్పడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులు ఈ మెదడు మీకు ఎలా లభించింది మేడం అని అడగగా ఆమె మేము తింటాం మా సారు తెచ్చాడని చెప్పి విద్యార్థులకు చూపించడం జరిగింది .విద్యార్థులు వాసన వస్తుందని చెప్పిన తోటి సిబ్బంది దుర్వాసన వస్తుందని చెప్పిన కూడా పట్టించుకోకుండా ఆవు మెదడు ప్రదర్శించడం జరిగింది. ఆ వాసనకి కొంతమంది విద్యార్థులకు అధ్యాపకులకు వాంటింగ్స్ చేసుకోవడం జరిగింది.ఈ విషయం తెలిసిన వెంబడి బుధవారం ఏబీవీపీ నాయకులు హిందు సంఘాలు పాఠశాలకు వెళ్లి అడగగా విద్యార్థులు ఏడుస్తూ వారితో చెప్పడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఆవు మెదడును ప్రదర్శించిన టీచర్ ను వెంబడే విధుల నుండి తొలగించాలని సబ్ కలెక్టర్ కు ఏబీవీపీ నాయకులు హిందూ వాహిణి నాయకులు వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు నర్సింలు సెక్రటరీ చేతన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్ నాయకులు చందు హిందు వాహిని జిల్లా కన్వీనర్ రాము సాగర్, గణేష్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మొహరం ఏర్పాట్లపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమీక్ష



**అల్వాల్, జూన్ 25 (జనంసాక్షి):** వెంకటాపురం డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీ షఫీ మసీదు వద్ద రేపటి నుండి ప్రారంభం కానున్న మొహరం పండుగ నేపథ్యంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఆయన విద్యుత్, పారిశుధ్యం, త్రాగునీరు, ట్రాఫిక్ తదితర శాఖల అధికారులతో కలిసి పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోరా కమ్యూనిటీ ముస్లిం సోదరులు జరుపుకునే మొహరంలా ఎలాంటి అంతరాయాలు కలగకుండా తగిన ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి విద్యుత్ మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, వీధిదీపాల పనితీరు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై సమగ్ర దృష్టి పెట్టాలన్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీస్ విభాగం సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్.ఈ గోపయ్య, డీఈ సుబ్బారెడ్డి, ఏడీ రామాచారి, టెక్నికల్ డీఈ వెంకటాచారి, కూకట్‌పల్లి జోనల్ హెడ్ రామ్కి రవి నాయక్, అల్వాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు అనిల్ కిషోర్ గౌడ్, లడ్డు నరేందర్ రెడ్డి, డోలి రమేష్, మోసిన్, సోమయ్య, సతీష్‌లు, బోరా కమ్యూనిటీ సభ్యులు అమీర్, యూసఫ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు. మొహరం ఏర్పాట్లపై ముందుగానే చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యేకు బోరా కమ్యూనిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### స్కూలు క్యాంపస్ పరిధిలో

# ఎలాంటి విక్రయాలు జరపరాదు

**– తాండూర్ ఎంఈఓ వెంకటయ్య**



**తాండూరు జూన్ 25(జనంసాక్షి):** పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలను తాండూర్ ఎంఈఓ వెంకటయ్య సీజ్ చేశారు. సుమారు 4 లక్షల విలువలు గల పాఠ్యపుస్తకాలను ఓ ఇంట్లో అమ్ముతుండగా బీసీ జేఏసీ భాను ఫిర్యాదు మేరకు సందర్శించి పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలతో గతంలోనే సమావేశం నిర్వహించి హెచ్చరించడం జరిగిందని తెలిపారు. స్కూలు క్యాంపస్ పరిధిలో ఎలాంటి విక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడడం పై ఉన్నతాధికారుల కు నివేది ఒక అందిస్తామని చర్యలు తీసుకుం టామని తెలిపారు.

## విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తాం



**రాజేంద్రనగర్,జూన్25(జనంసాక్షి):**విశ్వకర్మ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తున్నామని విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్, వ్యవస్థా పకులు విశ్వనాధుల పుష్పగిరి పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ యాత్ర ద్వారా విశ్వకర్మ జాతికి ఐక్యత, పరస్పర స్నేహం, సామాజిక అవగాహన కలిగించాలనే విధంగా శ్రీశైలం విశ్వబ్రాహ్మణ సంఘంలో అవగాహన సదస్సు నిర్వహించ మన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ యువతలో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి పరచడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ,ఉద్యోగావకాశాలు ప్రభుత్వ నిబంధనలపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ మైలర్ దేవ్ పల్లి డివిజ న్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం జాతీయ అధ్యక్షులు కూరెళ్ళ శివరామ్ విశ్వకర్మ సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో జీవితం చిన్నబిన్నం

**– ఎక్సైజ్ ఎస్సైలు ఆదిశేషరెడ్డి, నిజాముద్దీన్.**



**తాండూరు జూన్ 25(జనంసాక్షి):** మాదకద్రగడతో జీవితం చిన్న భిన్నం అవుతుందని ఎక్సైజ్ ఎస్ఐలు ఆదిశేషు రెడ్డి నిజాముద్దీన్లు పేర్కొన్నారు.బుధవారంప్రపంచ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా తెలంగాణ అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులు అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచడం జరుగుతుంది. ఇందులో భాగంగా మాదకద్రవ్యాలు వినియోగిస్తే కలిగే దుష్ప్రభావాలను గురించి శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సైలు ఆదిశేషరెడ్డి, నిజాముద్దీన్‌లు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం ద్వారా జీవితాలు చిన్నబిన్నమవుతాయని సూచించారు.పరిసర ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు మాదకద్రవ్యాలు విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు విక్రయానికి పాల్పడితే కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ విషయమై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఎవరైనా డ్రగ్స్ మరే ఇతర మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, కలిగియున్న, రవాణా చేసిన 871 2658754 కు వెంటనే సమాచారం అందించగలరని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు , స్కూల్ ఇంగ్లీష్ ఉపా ద్యాయులు విజయ్, ప్రైమరీ స్కూల్ ఇన్చార్జ్ అనిత రెడ్డి ఎక్సైజ్ సిబ్బంది, మహేష్, భీమయ్య, సతీష్‌లు పాల్గొన్నారు.






# అల్వాల్ ఎమ్మార్వో జాడేది?

## కార్యాలయంలో కనిపించని వైనం

### యూనియన్ కార్యకలాపాలకే ఎక్కువ సమయం

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- జనంసాక్షి పరిశీలనలో తేలిన నిజం




**హైదరాబాద్ సిటీ/అల్వాల్, జూన్ 25(జనంసాక్షి):** నేను యూనియన్ లీడర్‌ను. నన్నెవరు ప్రశ్నించే ధైర్యం చేయరు. నేను చెప్పిందే వేదం..చేసిందే పని అంటూ ఒక మండల అధికారి చాలా కాలంగా వ్యవహరిస్తున్నారు. విద్యాసంస్థలు ప్రారంభం అయిన సమయంలో ఉన్నత విద్య కోసం పిల్లలు కులం,ఆదాయం సర్టిఫికెట్ ల దరఖాస్తు చేసుకుంటారు.వాటిని ఒకటి రెండు రోజులలో అధికారులు చొరవ తీసుకుని పిల్లలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది.కానీ అల్వాల్ మండలంలోని అధికారి మాత్రం కారణం చెప్పకుండానే రిజెక్టు చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై కారాలు మిరియాలు నూరుతున్నారని సమాచారం.

**ఎమ్మార్వో పనితీరుపై ప్రజల్లో అనుమానాలు...**

అల్వాల్ మండలం లోని ఎమ్మార్వో రాములు పనితీరు సర్వత్రా విమర్శలకు గురి అవుతుంది.ఆయన విధుల కంటే తన యూనియన్ కార్యకలాపాల పైనే బయట తిరుగుతుంటారని అందరూ అంటుంటారు. దీనిమీద జనంసాక్షి పత్రిక దృష్టి సారించగా దాదాపుగా తన యూనియన్ కార్యక్రమాలలోనే తిరుగుతున్నారు.ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులకు ఏదో ఒక టైంలో వచ్చి సంతకాలు పెడుతున్నారు. దీనితోని సర్టిఫికెట్‌లు అవసరం ఉన్నవారు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

**కులం దరఖాస్తు రిజెక్టు...కారణం చెప్పకుండానే...?**

జిహెచ్ఎంసి పరిధిలోని అల్వాల్ సర్కిల్ లో నివసిస్తున్న వేణుగోపాల్ తన బాబు చదువు కోసమని కులం సర్టిఫికెట్ కోసం జూన్ 06 న ఆన్లైన్ లో అప్లై చేసుకున్నారు.అల్వాల్ మండలం లోని ఎమ్మార్వో ఎటువంటి కారణాలు చూపించకుండా రిజెక్ట్ చేశారు. ఇదే విషయమై కనీసం అడుగుదాంటే అందుబాటులో లేరు.అసలు కులం సర్టిఫికెట్ ఎందుకు,ఎలా రిజెక్టు చేశారు అనేది అర్థం కాక విషయం తెలిసిన వారు నివ్వెరపోతున్నారు.ఎమ్మార్వో పనితీరు మీద మండలంలోని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.ఇలా ఎందుకు జరిగిందనే విషయాన్ని తెలుసుకుందామని ఎమ్మార్వో ఆఫీసుకు వెళ్లగా డ్యూటీ కంటే తన యూనియన్ కార్యకలాపాల మీదనే తిరుగుతున్నాడని, గంటలు గంటలు ఎమ్మార్వో కోసం ఎదురు చూస్తున్నామని అక్కడ ఉన్నవారు చెప్తున్నారు.ఇప్పుడున్న ఎమ్మార్వో రాములు బదులు యూనియన్ బాధ్యతలు లేని మరో ఎమ్మార్వో ని అల్వాల్ మండలానికి కేటాయిస్తే వారైనా ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తారని బహిరంగంగానే చెప్తున్నారు.కాగా ఈ విషయమై ఎమ్మార్వోని వివరణ కోరుదామని ప్రయత్నం చేయగా సెల్‌ఫోన్‌కు అందుబాటులో లేరు.

## గచ్చిబౌలి ఫ్లై ఓవర్‌కు పీజేఆర్ పేరు నామకరణం

### పట్ల హర్షం వ్యక్తం తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎ. దుర్గారాణి



**కూకట్ పల్లి, జూన్ 25(జనంసాక్షి):** శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి ఫ్లైఓవర్ ను ప్రారంభించబోతున్న కొండాపూర్ నుండి గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు దివంగత కార్మిక నేత, మాజీ కార్మిక శాఖ మంత్రి, మాజీ సీఎల్పీ నేత పబ్బతిరెడ్డి జనార్దనరెడ్డి పేరు పెట్టడం పట్ల తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎ. దుర్గారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గరిబోళ్ల బిడ్డ, పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి, ఆయన 1995 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా కేవలం 26 మంది ఎమ్మెల్యేల సహకారంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి ఏలూరు స్కాం, ఇమాక్స్ థియేటర్ ల్యాండ్, తెలంగాణ ప్రాంత సమస్యలపై పెద్దమనుషుల ఒప్పందం, ముల్కి నిబంధనలు, 610.జి.ఓ., పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులరిటీ, ఆలమట్టి డ్యామ్ ఎత్తు, హైదరాబాద్ జంట నాగరాలకు కృష్ణా నీళ్లు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో ట్రైన్ అవశ్యకతను గుర్తించి ఢిల్లీకి వెళ్లి మెట్రో పితామహుడు శ్రీధరన్ కలిసి మెట్రో కావాలని పోరాటం, అనేక మంది పేద ప్రజలకు హైదరాబాద్ నగరం లో పట్టాలు ఇప్పించడం ఇలా అనేక సమస్యలపై స్వపక్షం పైన, విపక్షమైన ప్రజాల పక్షాన పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ గచ్చిబౌలి కు ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం వల్ల వారికి నిజమైన నివాళి అన్నారు. . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి నుంచి కూడా పీజేఆర్ పోరాట పటిమను, ప్రజలతో ఆయన మెలిగిన తీరును సందర్భం వచ్చినప్పుడల్ల ప్రశంసిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అంటే పీజేఆర్, పీజేఆర్ అంటే హైదరాబాద్ అనే స్థాయికి వారు వెళ్లారని, పేద ప్రజల గుండెల్లో వారు చిరస్థాయి గా నిలిచిపోయారు. తెలంగాణా వచ్చిన తరువాత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఆయనను పట్టించుకోలేదని, కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తుమన్నారు. పీజేఆర్ చేసిన పోరాటాలకు గుర్తుగా అయన పేరు చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**యాచారం, జూన్ 25(జనం సాక్షి)** యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన గ్రామస్తులు ఇంద్రసేనారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజి రెడ్డి, నటి విజయ్ కుమార్, గ్రామస్తు లు నర్సిరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చెన్నా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూ కబ్జా స్థలాన్ని కాపాడండి

### పూర్వ విద్యార్థులు ఫిర్యాదు.

**తాండూరు, జూన్ 25 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని పట్టణ నడిబొడ్డులో సర్వే నెంబర్ 111 లో విజయ విద్యాలయ పాఠశాల పక్కన ఉన్న రెండు వేల గజాల ప్రభుత్వ స్థలాన్ని స్థలం తమదేనంటూ కొందరు ఆక్రమించి అట్టి స్థలంలో అక్రమ నిర్మాణాని చేపడుతున్నారు. గత 12 సంవత్సరాలుగా ఈ స్థల వివాదంపై హైకోర్టులో కేసు కొనసాగుతోందని పట్టణానికి చెందిన కొందరు స్థలం తమదేందంటూ ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ తాండూరు పట్టణానికి చెందిన విజయ విద్యాలయ పూర్వ విద్యార్థులు గడ్డం రవీందర్, లొంక పాండు, పాఠశాల యాజమాన్యం తాండూరు సబ్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తాహసిల్దార్ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్థలం ఆక్రమణ పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో కోర్టు ఉల్లంఘనను పట్టించుకోకుండా అట్టి స్థలంలో నిర్మాణం చేపట్టడం కోర్టు ఆదేశాలను దిక్కరించడమేనని అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయమై తాసిల్దార్ తారా సింగ్ ను వివరణ కోరగా గతంలో విచారణ అనంతరం అది ప్రభుత్వ స్థలం అని తేల్చి అక్కడ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని, అనంతరం వాళ్లు కోర్టు సంప్రదించగా కోర్టు పరిధిలో కేసు కొనసాగుతుండగా కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చేవరకు తాసిల్దార్ జోక్యం చేసుకోరాదని ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై కొందరు ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టగల ప్రశాంత్ మాదిగ



**దోమ జూన్ 25 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దోమ లో జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందుతున్న సందర్భంగా విజయవంతం చేయడంలో భాగంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ అధ్యక్షతన దోమ మండలంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల ప్రశాంత్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం పోరాటం చేసి సాధించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దోమ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బంధ్యయ్య, ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్, మండల కమిటీ నాయకులు గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## ప్రతి ఖాతాదారుడు ప్రమాద బీమా చేసుకోవాలి

- రైతులు రుణాలు సకాలంలో చెల్లించాలి
- మొండి బకాయి దారులకు ఓటీఎస్ సౌకర్యం
- ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ రజనీకాంత్



**బొంరాస్ పేట, జూన్ 25 (జనం సాక్షి):** ఎస్బిఐ బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి ఒక్క ఖాతాదారుడు ప్రమాద బీమా చేసుకోవాలని స్థానిక ఎస్బిఐ మేనేజర్ రజినీకాంత్ అన్నారు. తక్కువ వార్షిక ప్రీమియంతో ప్రమాద బీమా సంవత్సరానికి రూ.100 చెల్లించి రూ.రెండు లక్షలు,రూ.200 చెల్లిస్తే రూ.4 లక్షలు,రూ.500 చెల్లిస్తే రూ.10 లక్షలు,రూ.1,000 చెల్లిస్తే రూ.20 లక్షల ప్రమాద బీమా ఉంటుందన్నారు.పొదుపు సంఘాల మహిళలు పొందిన రుణాలను సకాలంలో చెల్లిస్తే అట్టి సంఘాలకు రుణాలను పెంచడం జరుగుతుందన్నారు.

**రైతులు ఓటీఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి**

బ్యాంకులో రుణాలు పొందిన మొండి బకాయి దారులు వన్ టైం సెటిల్మెంట్( ఓటిఎస్)ను సద్వినియోగం చేసుకొని రుణాలు చెల్లించాలన్నారు.రుణం యొక్క స్థాయిని బట్టి రాయితీ అందిస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బ్యాంకుకు వచ్చే ఖాతాదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న సంయమానం పాటించి సిబ్బందికి సహకరించి పనులు పూర్తి చేసుకోవాలన్నారు.